పల్లవి: ఎంతదూరమూ అది ఎంతదూరము ఎంతదూరమూ అది ఎంతదూరం

చ.పరిమళించు పొన్నులకు నిరీక్షించు చూపులకు ||2||
వేసిన తలుపులకు వేచిన తలపులకూ
ఎంతచేరువో అది అంత దూరము II పల్లవి II

చ. ఉదయించేకిరణాలకు, ఉప్పొంగేకెరటాలకుఊ.... ఆ
ఉదయించేకిరణాలకు, ఉప్పొంగేకెరటాలకు
కలలుగనే చెలునికీ కలతపడే చెలియకూ II పల్లవి II

చ.మనసు పడని సంపంగికి మరులు విడని భ్రమరానికి ఆ....ఆ
మనసు పడని సంపంగికి మరులు వీడని భ్రమరానికి
ఉన్నదానికీ అనుకున్నదానికీ
ఎంత ఎంత చేరువో అది అంత దూరము II పల్లవి II

చ.అల్లనాటిఆశలకుఅణగారినబాసలకు
అల్లనాటిఆశలకుఅణగారినబాసలకు
మరువరానిఅందానికిచెరిగిపోనిబంధానికి ||పల్లవి||



Contributed By: Yasodhara Ruapakula

www.telugulyrics.org